జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
ఆదివారం, ఏప్రిల్ 19, 2026 పేజీలు:8







### సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతి
# సదుపాయాలు కల్పించాలి

-వసతి గృహాలలో వందశాతం మెనూ అమలు చేయాలి.
- వసతి గృహాలను మన ఇంటిలా భావించాలి.
-విద్యార్థులను మన పిల్లలలా చూసుకోవాలి.
- వసతి గృహాల వార్డెన్ల సమీక్షలో కలెక్టర్ ప్రతీక్ జైన్.




నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)

వసతి గృహాలను వార్డెన్లు తమ ఇంటిలా భావించాలి.. అక్కడ ఉండే విద్యార్థినీ విద్యార్థులను సొంత పిల్లలలా చూసుకోవాలి.. వంద శాతం కచ్చితమైన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందించాలి.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక వసతి సదుపాయాల కల్పనకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల ( హెచ్ డబ్ల్యు ఓ)తో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని, ప్రభుత్వ పరంగా

### అంగన్వాడీ సేవలు,పోషకాహారం
# నాణ్యతపై రాజీ ఉండదు

గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



### రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం..
# ప్రమాదాలను నివారిద్దాం

-ట్రాఫిక్ రూల్స్ పాటించడం మన సామాజిక బాధ్యత.
- జోగులాంబ జోన్-07 డీఐజీ ఎల్.ఎస్. చౌహన్ ఐపీఎస్
-రోడ్డు భద్రతపై కదం తొక్కిన నారాయణపేట జిల్లా పోలీసులు.
-హెల్మెట్ అవగాహనకు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ.
-డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు.



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం ‘అరబి అల్వి కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలు, వాహనదారులకు సందేశం అందించారు.

### సంక్షేమ వారోత్సవాలకు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బు గుప్తా ఆదేశాలు
- 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 20--26 వరకు కార్యక్రమాలు



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు జరిగే కార్యక్రమాలను ప్రణాళికకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

### సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతి

# సదుపాయాలు కల్పించాలి

వచ్చే ప్రతిదీ వారికి అందించడం మన బాధ్యత, వృత్తి ధర్మం అని కలెక్టర్ తెలిపారు. ప్రతీ వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా నీళ్ళు, విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, వెలుతురు ఉండాలన్నారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు తగినన్ని ఉండాలని తెలిపారు. వసతి గృహాలలో మెనూ అమలు కావడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇకపై అలాంటి ఫిర్యాదులు రాకుండా లేకుండా వంద శాతం మెనూ అమలు చేయాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఇతర జిల్లాల్లో( వికారాబాద్, మరి కొన్ని జిల్లాలు) మెనూ అమలు చేస్తున్నారని, మరి మన జిల్లాలో ఎందుకు అమలు చేయడం లేదని వార్డెన్ల ను ఆయన ప్రశ్నించారు. వర్కర్లు లేరని, సరుకులు సరిపోవడం లేదని, అవసరమైన సామాగ్రి లేదనే కారణాలు చెప్పకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం భోజనం స్నాక్స్ ఇవ్వాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల మెనూ విషయంలో తాను కాంప్రమైజ్ కానని సూటిగా చెప్పారు. తాను వికారాబాద్ జిల్లాలోని ప్రతీ వసతి గృహాన్ని సందర్శించానని, ఆయా వసతి గృహాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించానని సమావేశంలో కలెక్టర్ గుర్తు చేశారు. వసతి గృహాలలో అవసరమైన మౌలిక వసతి సదుపాయాల కల్పనకు మూడు రోజులలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని వార్డెన్లకు సూచించారు. మన ఇంటిని ఎలా చూసుకుంటామో వసతి గృహాలను కూడా అలాగే చూసుకోవాలన్నారు. ఈ వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని వసతి గృహాలలో మరమ్మతు పనులను పూర్తి చేయించాలని, తన వంతు నిధులు కేటాయిస్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అయితే వసతి గృహాల లోపలికి ఎమ్మెల్యే, ఎంపీ, ఎం ఎల్ సీ లకు తప్ప వేరే ఎవరిని అనుమతించ వద్దని, ముఖ్యంగా బాలికల వసతి గృహాలకు అస్సలు అనుమతించవద్దని ఎవరైనా అడిగితే కలెక్టర్ ఆదేశం అని చెప్పాలని, ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్ వార్డెన్ల ను ఆదేశించారు. తాను వికారాబాద్ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో కల్పించిన వసతి సదుపాయాల బిఫోర్ / ఆఫ్టర్ చిత్ర మాలికలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వార్డెన్లకు చూపించారు. అనంతరం జిల్లాలో సొంత భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలు, అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాల వివరాలు, విద్యార్థినీ విద్యార్థులు సంఖ్య, ప్రస్తుతం ఉన్న గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, వంట సామాగ్రి, వర్కర్లు, ప్రస్తుతం ఉన్న వసతులు, అవసరమైన సదుపాయాల గురించి వసతి గృహాల వారీగా వార్డెన్ల ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా సొంత భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలలో చేయాల్సిన మరమ్మతు పనుల కోసం స్థానికంగా ఉండే తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్ల ను పిలిపించి ఎంత వ్యయం అవుతుందో ప్రతిపాదనలు తయారు చేసి నెక్స్ట్ సమావేశం నాటికి తీసుకు రావాలని ఆదేశించారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాల మరమ్మతు పనుల విషయంలో ఆయా భవనాల యజమానులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగిన నిర్ణయం తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఏఎస్ డబ్లుఓ పరమేశ్, జిల్లాలోని ఆయా వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం..

# ప్రమాదాలను నివారిద్దాం






ఈ ర్యాలీలో జోగులాంబ జోన్-07 డీఐజీ ఎల్.ఎస్. చౌహన్ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్తో పాటు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ ర్యాలీ మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా, యాద్గిర్ రోడ్డు, పాత బస్టాండ్, సెంటర్ చౌక్ మీదుగా శ్రీ గార్డెన్ వరకు కొనసాగింది. అనంతరం శ్రీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

డీఐజీ ఎల్.ఎస్. చౌహన్ ఐపీఎస్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ' అరవి అల్వి కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తేనే ఈ ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు తమ ప్రాణ భద్రత కోసం హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... ప్రజలు ఇంటి నుండి వెల్లి మళ్లీ సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే అరవి అల్వి' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత సమాజంలో మార్పు తీసుకురావడానికి ముందుకు రావాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

అలాగే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ×ూూ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలో ప్రతి సంవత్సరం 100కు పైగా రోడ్డు ప్రమాదాల్లో మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ సంఖ్యను తగ్గించాలంటే ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రమాదాల నివారణలో కీలకమని తెలిపారు. ' అరబి అల్వి' కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరంతర అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు జీరో ఎన్ఫోర్స్మెంట్ (వితౌట్ చాలన్)తో కేవలం అవగాహన కార్యక్రమం మాత్రమే నిర్వహిస్తున్నామని, వాహనదారులు స్వచ్ఛందంగా నియమాలు పాటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీణ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, సైదులు, భగవంత్ రెడ్డి, ఆర్.ఐ. విజయ్ భాస్కర్, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్, కౌన్సిలర్ మహేష్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, రమేష్, సతీష్ రెడ్డి , వెంకటేష్ గౌడ్, నరేష్, బాలరాజు, పోలీసు సిబ్బంది, యువకులు,విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ వారోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించాలని తెలిపారు. అలాగే వసతి గృహాల్లో అవసరమైన చిన్నపాటి మరమ్మతులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడిన కలెక్టర్, జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు పూర్తి చిత్తశుద్ధితో కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.

కార్యక్రమాల షెడ్యూల్కు అనుగుణంగా బ్యానర్లు ప్రదర్శిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని, పేరెంట్స్ మీటింగ్ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుసూదన్ నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిప్రియ, సి.పి.ఓ రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ సేవలు,పోషకాహారం

# నాణ్యతపై రాజీ ఉండదు



గట్టు ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.శనివారం గట్టు మండలం చమన్ఖాన్ దొడ్డి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.పాఠశాల విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించి ఆప్యాయంగా పలకరించారు.గట్టు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్గా ఉన్నందున 'సంపూర్ణత అభియాన్' కార్యక్రమంలోని ఏడు అంశాలను శాతం వందకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే గుడ్ల పరిమాణం తక్కువగా ఉంటే వెంటనే తిరస్కరించాలని ఆదేశించారు.పలువురు చిన్నారుల ఎత్తు,బరువు కొలతలను పరిశీలించి తగు సూచనలు చేసిన కలెక్టర్, వండిన ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా స్థాయిని అంచనా వేసి,మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఉపాధ్యాయులతో చర్చించారు.ఇదిలా ఉండగా,గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్,మరుగుదొడ్ల నిర్మాణాన్ని నాణ్యతతో చేపట్టాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పర్యటనలో ఐసీడీఎస్ సీడీపీఓ హేమలత,సూపర్వైజర్ కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఏఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

### ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 89.06 % పోలింగ్ నమోదు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు పోలింగ్ శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై ఐదు గంటలకు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకే దాదాపు ముప్పై శాతం పోలింగ్ నమోదు కాగా సాయంత్రం ఐదు గంటలకు 89.06శాతం ఓట్లు పోలయ్యాయి. ఆరో వార్డులో 1453 ఓటర్లు ఉండగా అందులో 1294 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకు ముందు పోలింగ్ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాని అడిషనల్ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి,జిల్లా ఎస్పీ వినీత్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసేవరకు జాగ్రత్త ఉండాలని సంబంధిత అధికారులు ఆదేశించి వెళ్లారు. సోమవారం మక్తల్ స్టేడియం గ్రౌండ్లో స్ట్రాంగ్ రూమ్ లో కౌంటింగ్ నిర్వహిస్తామని ఇన్చార్జి అధికారి నాగ శివ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ నాగ శివ, మేనేజర్ ఖాదర్ ఖాన్, పాల్గొన్నారు. స్థానిక సీఐ రామ్నాథ్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి కృష్ణ ఎస్సైలు నవీద్ .రేవతి.చారి. శంకరయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థుల ఘన విజయం-గద్వాలకు గర్వకారణం

**గద్వాల ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**
ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల కళాశాలల విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయం.జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణానికి చెందిన చేనేత కార్మికుల పిల్లలు ఈ విజయాలు సాధించడం ప్రత్యేకంగా గర్వకారణం.చేనేత వృత్తిలో నిమగ్నమై తమ పిల్లల భవిష్యత్తు కోసం గురుకుల కళాశాలలో చేర్పించి,వారి అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న తల్లిదండ్రులు ప్రశంసనీయం.గద్వాల పట్టణానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.వారిలో:జక్రం దీక్షిత(తండ్రి నాగరాజు)992 మార్కులు,బైపిసి,బాలానగర్ గురుకుల జూనియర్ కళాశాల;ఏటి చరణ్ (తండ్రి రమేష్)990 మార్కులు,యాదాద్రి భువనగిరి సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాల;సాక శివ శశాంక్ (తండ్రి వెంకటేష్)979 మార్కులు,ఎంపీసీ,యాదాద్రి భువనగిరి సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాల పులిపాటి స్ఫూర్తి (తండ్రి రాఘవేందర్)979 మార్కులు,ఎంపీసీ,బాలానగర్ గురుకుల కళాశాల;బొడుగుల అనుష్ (తండ్రి జగదీష్)973 మార్కులు.ఈ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా కళాశాలలకు,గద్వాల పట్టణానికి మంచి గుర్తింపు



తీసుకువచ్చారు.వీరితో పాటు మరెన్నో పద్మశాలి విద్యార్థులు ఇంటర్మీడియట్‌తో పాటు ఉన్నత విద్యలోనూ రాణించి గద్వాలకు మరింత కీర్తి తీసుకురావాలని పద్మశాలి కుల బాంధవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి పనులలో కూలీల సంఖ్య పెంచాలి

## -ఉపాధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో చెన్నమ్మ





**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో శ్రీమతి చెన్నమ్మ తనిఖీ చేశారు.కూలీలు ఎండలు అధికంగా ఉన్నందున తెల్లవారుజామున ఆరు గంటలకే పనికి రావాలని ఎండ ఎక్కువ కాకముందే తిరిగి ఇంటికి వెళ్లాలని కూలీలకు సూచించారు.పని ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు విశ్రాంతి తీసుకోవడానికి నీడ కోసం వేసిన షెడ్డు పరిశీలించారు.కూలీలకు వడదెబ్బ తగలకుండాఏర్పాటు చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను పరిశీలించికూలీలు సక్రమంగా కొలతల ప్రకారం పనిచేస్తేనే సరైనకూలీ వస్తుందని కూలీల సంఖ్యను ఇంకా పెంచాలని పంచాయతీ కార్యదర్శి మద్దిలేటిని ఆదేశించారు.అనంతరం నర్సరీని పరిశీలించి ఫిల్డ్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి తో పాటు పంచాయితీ కార్యదర్శిని అభినదించి బాగా పని చేస్తున్న కూలి తిరుపతయ్యను శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రు,రాము,టి.ఏరఫిక్,గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.మద్దిలేటి,ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి,మేట్లు,కూలీలుపాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల పరిపూర్ణ ప్రగతికి పునాదులు




## ఎంఈఓ సురేష్

**మల్దకల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**
పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా శనివారం ఎం పీ పీ ఎస్ మల్దకల్ పాఠశాలను సందర్శించి 5వ,తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లో చేరే విధంగా విద్యార్థులకు,తల్లిదండ్రులకు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల పరిపూర్ణ ప్రగతికి పునాదులు వేస్తాయని,ప్రభుత్వ పాఠశాలల ఔన్నత్యాన్ని వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు,యూనిఫామ్‌లు,మధ్యాహ్న భోజనం,నోటుబుక్స్ ఉచితంగా అందిస్తారని,అర్హత కలిగిన ఉపాధ్యాయులు అనుభవజ్ఞులైన,శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తారని,అన్ని రకాల మౌలిక సదుపాయాలు డిజిటల్ క్లాసులు,లైబ్రరీలు,శుభ్రమైన తరగతి గదులు,సురక్షిత వాతావరణం అందుబాటులో ఉంటాయని,నాణ్యమైన విద్యా ప్రమాణాలు,ప్రభుత్వ




పాఠశాలల్లో సమగ్ర విద్య అందుతుందని,పోషకాహారం ఁఆరోగ్యం మధ్యాహ్న భోజనం,అల్పాహారం(రాగి జావ,పాలు)ద్వారా పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,సైన్స్ ఫెయిర్స్ ద్వారా విద్యార్థుల ప్రతిభ పెంపు,ఉన్నత ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ తో పాటు,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్,ఉపాధ్యాయులు బాస్కర్,జాకీర్ హుస్సేన్,నాగేశ్వర రావు,లక్ష్మన్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రిజ్వాన,ఈశ్వరీబాయి,బజారన్న తదితరులు పాల్గొన్నారు

# 33/11 కేవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుంభం శివకుమార్ రెడ్డి





**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**
దామరగిద్ద మండలంలోని విఠలాపూర్ గ్రామంలో శనివారం నారాయణ పేట్ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ఆదేశాలతో 33/11 ఎ.జ సబ్ స్టేషన్ ను గ్రామ సర్పంచ్ హనుమంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి విద్యుత్ శాఖ ఎస్సీ నవీన్ కుమార్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఎన్నో ఏళ్ల విఠలాపూర్ రైతుల కళ ఈరోజుతో నెరవేరింది.. గతంలో విద్యుత్ సమస్యలతో రైతులు సమస్యలు ఎదుర్కొనే వారని నేటి నుంచి ఆ సమస్య తీరనుందని శివ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈదప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, దామరగిద్ద సర్పంచ్ కనికి రెడ్డి, శరన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# మంది పల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్ సురేందర్ రెడ్డి

**ధన్వాడ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని మంది పల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో చల్లివేంద్రం ఏర్పాటు చేశారు ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు గ్రామస్తులు చల్లని తాగునీరు పొందేందుకు ఈ ఏర్పాట్లు చేశారుఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజలు నీరసం చెందకుండా ఉండేందుకు చల్లివేంద్రం ఏర్పాటు చేయడం ముఖ్యమని తెలిపారు పంచాయతీ కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు
గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ వేసవి కాలంలో ఈ చల్లివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మరియు ఇతరులు పాల్గొన్నారు




# శ్రీ శేషదాసుల ఆరాధన కరపత్రాలు విడుదల

మల్దకల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):అపరోక్ష జ్ఞానులు దాస కూటమికి చెందిన శ్రీ శేషదాసుల 141ఆరాధన మహోత్సవాలు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆదిశిలా క్షేత్రంలో విడుదల చేయడం జరిగింది.శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ శేషదాసు వంశీయులు దీరేంద్ర దాస్, రాఘవేంద్రదాసు,శశాంక,విష్ణుదాస్,దేవాలయ వ్యవస్థాపక



వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహల్లాద రావు ఆధ్వర్యంలో ముందుగా దేవాలయంలో పూజలు నిర్వహించి, కరపత్రాలను విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈనెల 23 నుండి 25 వరకు ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,పట్వారి అరవిందరావు,మధుసూదనా చారి,రవి,చంద్రశేఖర రావు,బాబురావు, వెంకోబారావు,సీతారాంరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,వీరారెడ్డి,పద్మా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట ప్రత్యేక నమోదు కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకారం





**మల్దకల్ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట స్పెషల్ ఎన్రోల్మెంట్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమం'కు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. విద్యా నమోదు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఝాన్సీ రాణి, మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం పట్ల ప్రజలకి అవగాహన అవసరం

**-పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డుకట్ట వేయాలి.**
**-బాల్య వివాహాలని నిషేధించాలి**
**- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ ఖ. లక్ష్మీపతి గౌడ్ .**

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా శనివారం నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట టౌన్ ఎయిడెడ్ వైదిక హై స్కూల్ లో బాల బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మిపతి గౌడ్ హాజరైయ్యారు. ఇట్టి సదస్సులో వారు పోక్సో చట్టం గురించి మాట్లాడుతూ పోక్సో చట్టం (పోక్సో అంటే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం-2012) నవంబరు 14, 2012 నుండి అమలులోకి వచ్చినదని, ఈ చట్టమును అతిక్రమిస్తే కఠిన శిక్షలు వుంటాయని, పిల్లలు మన భవిష్యత్తు". మనకు రక్షణ కల్పించే ఈ చట్టం గురించి అందరికీ, ముఖ్యంగా పిల్లలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. 18 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలబాలికలందరికీ ఈ చట్టం వర్తిస్తుంది. ఇది లింగ భేదం లేని చట్టం. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరిస్తూ బాలికలను అనవసరంగా తాకడం, లైంగిక వేధింపులకు గురి చేయడం, అశ్లీల చిత్రాలు వంటి వివిధ రకాల నేరాలకు పాల్పడితే ఇందులో కఠిన శిక్షలు ఉన్నాయని, లైంగిక నేరం జరిగినట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు లేదా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి సమాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , సమాచారం దాచడం కూడా నేరమేనని, నేరం గురించి తెలిసినా, అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు లేదా స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్‌కు తెలపడం చట్టరీత్యా తప్పనిసరి అని తెలిపారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట పూర్తిగా వేయాలి అని, పిల్లలో పనిలో కాదు బడి లో ఉండాలి. చిన్న వయసులో పిల్లలికి పెళ్లిళ్లు చేస్తే జరిగే అనర్ధాల గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన పారా లీగల్ వాలంటీర్ హాజమ్మ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి తెలుసుకొని తమని తాము




రక్షించుకుంటూ ఇతరులు కూడా ఈ చట్టం ధ్వారా రక్షణ పొందే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎయిడెడ్ వైదిక హై స్కూల్ హెడ్ మాస్టర్ కే.గంగాధర్ , స్కూల్ బోధన, బోధనేతర సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళా తల్లుల మీద డ్రామాలాడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ

## కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు

**కొల్లాపూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**
మహిళా రిజర్వేషన్ బిల్లు తో మహిళల పైన డ్రామాలాడుతున్నా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మహిళల పైన చిన్న చూపు చూసిన కమలం పువ్వు పార్టీకి కష్టకాలం ప్రారంభమైనట్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు మాట్లాడారు. కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడిన కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బచ్చలకూర బాలరాజ్.

2023 సెప్టెంబర్ 16 తారీకు పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టిరు, నారీ శక్తి మహిళ బిల్లును ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రవేశ పెట్టిండు. సెన్సెక్స్ తర్వాత రిజర్వేషన్ అమలు చేయాలని చిన్న క్లాజ్ తొలగిస్తే. 2024 ఎన్నికల్లో ఒక చిన్న సవరణ చేసి పెడితే 33% రిజర్వేషన్ కల్పిస్తే 180 సీట్లు దగ్గర వచ్చేటివి మహిళల పైన ఎందుకు బిజెపి ప్రభుత్వం డ్రామాలాడుతున్నారు, ఒకే జనాభా కి లిమిటేషన్ ప్రక్రియ దీనికి ఎందుకు ముడి పెడుతున్నారు. మహిళా బిల్లులకు డి లిమిటేషన్ పక్కనే ఎందుకు మూడీ పెడుతున్నారు, వేరే రాష్ట్రాలలో తమిళనాడు కర్ణాటక కేరళ ఆంధ్రప్రదేశ్ పంజాబ్ జనాభా నియంత్రణ పాటించని రాష్ట్రాలకు అన్ని రాష్ట్రాలకు నష్టం గాని కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు



ధ్వజమెత్తారు. దాఇంట్లో కొన్ని రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించని రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది, బిల్లు యొక్క మీరు ఎలాంటి అవకాశాల్ని లేకపోతే క్లారిటీ ఇవ్వండి అని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. దాని ఇవ్వకుండా అంటే కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రతిపక్షాలు అభాష్పాలు చేయడానికి ఆడుతున్నటువంటి డ్రామా బిజెపి ప్రభుత్వం, ఈ చట్టం అనేది తెలుసు కానీ తెలిసి తర్వాత కూడా బదలాం చేయాలి పార్టీలన్నీ ప్రతిపక్షాలు గాని ఒక కుట్ర కోణం దాగి ఉన్నది అది తేటతెలవైపోయింది. కాబట్టి నరేంద్ర మోడీ రాజకీయ జీవితము ఈ మహిళా బిల్లు తోట క్లోజ్ అవుతుంది అని కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజ్ మాట్లాడారు.

# ఈ నెల 20న,మహాత్మా బసవేశ్వర స్వామి జయంతి ఉత్సవాలు

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఈనెల 20న (సోమవారం) ఉ : 10.30 గంటలకుశ్రీ మహాత్మ బసవేశ్వరుని జయంతి వేడుకను జరుపనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేంచే రాజేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి లింగ బలిజ కులస్తులు,ప్రజా ప్రతినిధులు,భక్తులు,అధికారులుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటి సభ్యుడిగా మల్లేమోని శివ.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడు మల్లెమోని శివ ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన వనపర్తి జిల్లా పిఎన్ఎం కార్యదర్శి మల్లేమోని శివ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదని, గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాట రూపంలో గళమెత్తుతూ ప్రజలను చైతన్యపరిచి సమస్యల పరిష్కార పోరాట ఉద్యమంలో కళాకారుల పాత్రను మరింత ప్రజలకు చేరువ చేస్తామని అన్నారు. జిల్లాలో ప్రజానాట్యమండలి ని మరింత బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మల్లెమోని శివను పలు ప్రజాసంఘాల నాయకులు, పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# ఎండల తీవ్రతతో ఉపశమనం

## వీపనగండ్ల బస్టాండులో చలివేంద్రం ప్రారంభం

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ప్రజలకు దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటుచేసిన చలివేంద్రాని కార్యక్రమాన్ని తాసిల్దార్ ఖాజమైనుద్దీన్ ఎంపీడీవో శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ మీసాల పర్వతమ్మ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు దినసరి కార్మికులు సాధారణ ప్రజలు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు అలాంటి పరిస్థితులలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అలాగే శుభ్రతను పాటించాలని సూచించారు. స్థానిక ప్రజలు ఈ చలివేంద్ర వేర్పాటుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు వార్డ్ మెంబర్లు తిరుపతయ్య సుబ్రహ్మణ్యం చారి తదితరులు పాల్గొన్నారు



# మహిళలకు ద్రోహం చేయడంలో వీరంతా ఏకమయ్యారు

**-పదే పదే పదే కుట్ర మహిళ హక్కులకు తూట్లు పడవడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
**-మిత్రపక్షాలకు ఇది ప్లాన్ ప్రకారం రిపీటెడ్ గా చేస్తున్న కుట్ర**
**-మహిళ హక్కులపై ప్రతిపక్షాల గొడ్డలి పెట్టు కుట్రలు**
**-భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు సింగోటం గ్రామ ఉపసర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్**

**కొల్లాపూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం పరిధిలో ఉన్న సింగోటం గ్రామంలో తన సొంత నివాసంలో ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతున్న, బిజెపి పార్టీ జిల్లా నాయకులు సింగోటం గ్రామ ఉపసర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్.భారత చరిత్రలో ఒక చీకటి దినం మహిళా హక్కులపై ప్రతిపక్షాల గొడ్డలిపెట్టు.మహిళా సాధికారత గురించి వేదికల మీద గంభీర ఉపన్యాసాలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి నాయకులారా. మీ అసలు రంగు నేడు పార్లమెంటు సాక్షిగా బయటపడింది.మహిళా శక్తి వందన అధినియం బిల్లు పట్ల మీ వైఖరి చూస్తుంటే, మీది ఇండియా కూటమి కాదు ఒక మహిళా వ్యతిరేక కూటమి అని స్పష్టమవుతోంది.దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవడం అక్షరాలా మహిళలకు మీరు చేసిన ద్రోహం.విపక్షాల మొండి వైఖరి వల్ల నేడు దేశ మహిళలు తమ హక్కులను కోల్పోయారు.అడ్డుకుంది బిల్లును కాదు ఆడబిడ్డల ఆత్మగౌరవాన్నిప్రధాని నరేంద్ర మోదీ హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి కుంటి సాకుకు ప్రతి ప్రశ్నకు నిండు సభలో అత్యంత స్పష్టతతో సమాధానమిచ్చారు. అయినా సరే కేవలం రాజకీయ లబ్ధి కోసం, క్రెడిట్ రాకూడదనే అక్కస్సుతో ఈ బిల్లును అడ్డుకోవడం చూస్తుంటే కాంగ్రెస్ నిజ స్వరూపం మరోసారి బయటపడింది.గతం నుండి నేటి వరకు విచ్ఛిన్నకర రాజకీయాలే వీరికి ముఖ్యం.అధికారంలో ఉన్నప్పుడు నిర్లక్ష్యం:



దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మహిళా బిల్లును కేవలం ఎన్నికల మేనిఫెస్టోలకే పరిమితం చేసింది తప్ప చిత్తశుద్ధితో అమలు చేయలేదు.పదే పదే అదే కుట్ర మహిళా హక్కులకు తూట్లు పొడవడం కాంగ్రెస్‌కు వారి మిత్రపక్షాలకు ఇది మొదటిసారి కాదు ఇది వారు ప్లాన్ ప్రకారం రిపీటెడ్ గా చేస్తున్న కుట్ర.నేడు అడుగడుగునా ఆటంకాలు మోదీ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన అడుగు వేస్తుంటే మద్దతు ఇవ్వాల్సింది పోయి అడ్డుతగలడం వీరి ద్వంద్వ నీతికి నిదర్శనం.కుట్రల కూటమిఇండి కూటమి నాయకులకు మహిళల అభివృద్ధి కంటే తమ రాజకీయ మనుగడే ముఖ్యమని నేటి ఘటనతో స్పష్టమైందిమహిళలకు ద్రోహం చేయడంలో వీరంతా ఏకమయ్యారు.మహిళా శక్తికి అడ్డుకట్ట వేయాలని చూస్తున్న ప్రతిపక్షాలకు, కాంగ్రెస్ కూటమికి రాబోయే 2029 ఎన్నికల్లో దేశంలోని ప్రతి ఆడబిడ్డ తగిన గుణపాఠం రాబోయే రోజుల్లో చెప్పడం ఖాయం. కార్యక్రమంలో. బిజెపి పార్టీ నాయకులు చంద్రశేఖర రావు. రమేష్. కురుమూర్తి నాయక్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ డాక్టరేట్ పట్టాను అందుకున్న డాక్టర్ ఈటె భవనేశ్వరి

### హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

**నర్వ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందించి ఆదుకోవాలని లక్ష్యంతో ఎంతో ఇష్టంతో కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశల నెరవేర్చి డాక్టరేట్ పట్టా పొందిన ఓ మధ్య ధర కుటుంబానికి చెందిన మెడికల్ విద్యార్థిని ఈటి భవనేశ్వరి ఎంబీబీఎస్ డాక్టరేట్ పట్టాను ఈనెల 17 రాత్రి హైదరాబాదులో అందుకోవడంతో ఆమె కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు, వివరాలు ఇలా ఉన్నాయి, మహబూబ్నగర్ జిల్లా కేంద్రం రాజేంద్రనగర్ సద్ద ల్ గుండు ఏరియాలొ నివాసం ఉంటున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా దండోరా జిల్లా బాధ్యులుగా అప్పట్లో పేరుగాంచిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా బాధ్యులుగా బాలకృష్ణయ్య, శివమ్మ, ల పెద్ద కుమారుడు, కీర్తిశేషులు ఈటె శ్రీనివాసులు స్వరూప లా రెండవ కూతురు, ఈటి భవనేశ్వరి ప్రస్తుతం ఎంబిబిఎస్ పట్టాను అందుకోవ డం జరిగింది, ఈమె తండ్రి గత పది సంవత్సరాల క్రితమే రైలు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ,



మృతి చెందారు, అవ్వ తాతలు కీర్తిశేషులు శివమ్మ, ఈటె బాలకృష్ణయ్య కుటుంబ సభ్యుల చొరవతో తల్లి ఈటె స్వరూప ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ బాగా చదివించి ఈమెకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటు రావడం అదృష్టంగా భావించి, అందరి సహకారంతో హైదరాబాదులోని మమత అకాడమిక్ సైన్స్ మెడికల్ కాలేజీలో బ్యాచ్ 20 20 నుండి 26 వరకు ఎంబీబీఎస్ కోర్సును పూర్తి చేసి, ప్రస్తుతం ఎంబిబిఎస్ డాక్టరేట్ పట్టాను అందుకోవడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు, అదేవిధంగా మెడికల్ కోర్సులో సెకండ్ ఇయర్ థర్డ్ ఇయర్ లోనే గోల్డ్ మెడల్ పథకాలను సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## గ్రీన్ కెమిస్ట్రీలో కీలక పరిశోధన

**-- డా. ఎం.డి. ఖాజా ఆరిఫ్‌కు పీహెచ్‌డీ పట్టాలి**

**మిడ్జిల్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి ):**

రసాయన శాస్త్రంలో వినూత్న పరిశోధనతో నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం.డి. ఖాజా ఆరిఫ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. మిడ్జిల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆయన “క్రోమెనో/పైరానో-క్వినోలిన్స్, ట్రయాజోల్-ఇమిడాజోల్ మరియు క్వినోలిన్-బెంజిమిడాజోల్ సంయుక్తాల సంశ్లేషణ మరియు జీవశాస్త్ర మూల్యాంకనం” అనే అంశంపై పరిశోధన నిర్వహించారు.

ఈ పరిశోధనను విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ (రిటైర్డ్) పి. లీలావతి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధనలో భాగంగా గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను అనుసరిస్తూ పర్యావరణానికి అనుకూలమైన, సమర్థవంతమైన మరియు క్రోమాటోగ్రఫీ అవసరం లేకుండా శుద్ధీకరణ చేసే సంశ్లేషణ పద్ధతులను అభివృద్ధి చేశారు. డా. ఖాజా ఆరిఫ్ రూపొందించిన కొత్త హెటెరోసైక్లిక్ సమ్మేళనాలు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ మరియు క్యాన్సర్ వ్యతిరేక లక్షణాలను ప్రదర్శించాయి. ఈ ఫలితాలు భవిష్యత్తులో కొత్త ఔషధాల అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా మిడ్జిల్ మండలంలోని గ్రామస్తులు డా. ఎం.డి. ఖాజా ఆరిఫ్‌కు అభినందనలు తెలియజేశారు.



# మహిళా బిల్లుపై బీజేపీ-కాంగ్రెస్‌ల ద్వంద్వ వైఖరిని ఖండించిన బీఎస్పీ నాయకులు

**కొల్లాపూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

పార్లమెంటులో మహిళా బిల్లు ఆమోదం పొందకుండా ఆలస్యం కావడానికి అగ్రకుల రాజకీయ పార్టీలైన భారతీయ జనతా పార్టీ మరియు భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కారణమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిస్వామి తీవ్రంగా విమర్శించారు.మహిళలకు న్యాయం చేయాలనే నిజమైన చిత్తశుద్ధి ఈ పార్టీలకు లేదని ఆయన ఆరోపించారు.శుక్రవారం కొల్లాపూర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన మాట్లాడుతూ,మాయావతి మహిళా బిల్లును ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆమోదింపజేయాలని పునరుద్ఘాటించినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ తమ పాలనలో ఉన్న సమయంలో ఈ బిల్లుపై మొదటి నుంచే నాన్చుడు ధోరణిని ప్రదర్శించిందన్నారు.ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ కూడా నిజమైన నిబద్ధతతో కాకుండా, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మహిళా బిల్లును రాజకీయ స్టంట్‌గా ఉపయోగిస్తున్నదని విమర్శించారు.మహిళల సాధికారత పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని, కానీ అమలులో మాత్రం ఎలాంటి స్పష్టత లేదని మునిస్వామి పేర్కొన్నారు. ఈ



నేపథ్యంలో మహిళా బిల్లును తక్షణమే అమలు చేయాలని, దేశవ్యాప్తంగా మహిళలకు రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బాలకృష్ణ,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి , అసెంబ్లీ కోశాధికారి ప్రశాంత్ , పెంట్లవెల్లి మండల అధ్యక్షులు బంకల లక్ష్మణ్ , బీఎస్పీ మాజీ జిల్లా కోశాధికారి దాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆశీర్వదించండి

**జాగృతి రాష్ట్ర నాయకురాలు లక్ష్మి శ్రావణి**

**కొల్లాపూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కోసం సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం కొత్త పార్టీ పెట్టబోతున్న. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. తెలంగాణ రాష్ట్ర కొరకు యువతీ యువకులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణను, ఈరోజు ఎవరి పాలయ్యింది.ఎవరు ఏలుతున్నారు. రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకం పేర్లతో తెలంగాణకు పరిశ్రమలు వస్తావని జీవన ఉపాధి కొరకు యువత యువతీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన మహనీయులు. అధిపతులు, మహారధులు. బహిరంగ సభ స్టేజీల పైన గొంతు చించుకొని ఎన్నో ప్రభాలు పలికారు, కానీ నాటి నుండి నేటి వరకు నిరుద్యోగులకు రాష్ట్రం అందించిన సంక్షేమ ఫలాలు ఉద్యోగాలు ఎక్కడ. తెలంగాణ రాష్ట్రం వస్తే మనకు ఉద్యోగాలు వస్తాయి అని ప్రాణ త్యాగం చేసిన అమరవీరులు, వారి కుటుంబాలను ఆదుకున్న నాధుడే లేడు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న నాటి నుండి నేటి వరకు ఇంకా నిరుద్యోగుకు జీవనాధారం కొరకే రాష్ట్రంలో ప్రైవేటు సంస్థల దగ్గర పడి కాపులు కాస్తున్న నిరుద్యోగులు ఇంకా ఇంకెన్నాళ్లు, తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి యువకులు చిందించిన రక్తాన్ని రాజకీయ నాయకులు మార్చారా, తెలంగాణలో భారీ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చి నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని ఆశతో తెలంగాణను సాధించుకున్నా అమరవీరు. అనంతరం తెలంగాణ రాష్ట్రమంతా తిరిగి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని యువతి యువకులు పడుతున్న బాధలను చూసిన కల్వకుంట్ల కవిత. ఆమె రాష్ట్రంలో నిరుద్యోగుల స్థితి గతులను చూసి తట్టుకోలేక నేనే కొత్త రాజకీయ పార్టీ శక్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రజల ముందుకు వస్తున్న,రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించండి. ఏప్రిల్ 25 ఉదయం ఎనిమిది గంటలకు, వేదిక అధ్యాయ కన్వెన్షన్స్ ఓ ఆర్ ఆర్ ఎజిట్ నెంబర్ 6 మునిరాబాద్ మేడ్చల్ హైదరాబాదులో జరుగు బహిరంగ సభలో కొత్త పార్టీ ఆవిర్భవిస్తున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రజలు మా పార్టీని ఆశీర్వదించగలరని మనవి. ముఖ్యంగా కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ఏక భావించి, కొత్త పార్టీని ఆశీర్వదిస్తారని జాగృతి రాష్ట్ర నాయకురాలు లక్ష్మి శ్రావణి ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడారు. కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ పక్కల ముదిరాజు సంఘం భవనంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పెడుతున్న సందర్భంలో. కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కొత్త రాజకీయ పార్టీని ఆశీర్వదిస్తారని




జాగృతి రాష్ట్ర నాయకురాలు లక్ష్మి శ్రావణి మాట్లాడారు. కొల్లాపూర్ గడ్డ నా సొంత పుట్టినిల్లు ఇక్కడే పుట్టా ఇక్కడే పెరిగా, అనంతరం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క పెట్టబోయే కొత్త రాజకీయ పార్టీని ఆశీర్వదిస్తారని కొల్లాపూర్ ప్రజలను మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను. ఏప్రిల్ 25 మేడ్చల్ లో జరిగే బహిరంగ సభకు కొల్లాపూర్ నుండి అధిక సంఖ్యలో యువతి యువకులు తరలి వస్తారని కోరుకుంటున్నా, కొల్లాపూర్ తాలూకా ముదిరాజ్ భవనంలో తాలూకా అధ్యక్షుల ఆధ్వర్యంలో ముదిరాజ్ బిడ్డలకు మీ కొల్లాపూర్ బిడ్డ జాగృతి రాష్ట్ర నాయకురాలు లక్ష్మి శ్రావణి పోస్టర్స్ విడుదల చేశారు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ బహిరంగ సభకు కొల్లాపూర్ ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు,కవితక్క కొత్త పార్టీ ని ఆశ్విరదించ తరలి రండి.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,త్వరలో ప్రారంభించనున్న రాజకీయ పార్టీ ని ఆశీర్వదించ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్. శ్రావణి ముదిరాజ్ పిలుపునిచ్చారు.



# ఇసుక లభ్యత గల ప్రాంతాల నుంచి రవాణాకు అనుమతులు ఇవ్వాలి

**- జిల్లాలో మరో పది ఇసుక రీచ్ ల ఏర్పాటు.**
**- డీ ఎల్ ఎస్ సీ సమావేశంలో కలెక్టర్.**




**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్ లతో పాటు అదనంగా ఇసుక లభ్యత గల మరో పది రీచ్ లను ఏర్పాటు చేసి మన ఇసుక మన వాహనం ద్వారా రవాణాకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాశీడ్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఇసుక మన వాహనం ద్వారా ప్రస్తుతం జిల్లాలోని వర్కూరు పరిధిలోని నాలుగు రీచ్ లతో పాటు ఉట్కూర్ మండలంలోనీ నాగిరెడ్డి పల్లి రీచ్ ల నుంచి ఇసుకను తరలించేందుకు ఆన్ లైన్ అనుమతులు జారీ చేస్తున్నామని, ఇకపై జిల్లాలో గుర్తించిన మరో పది ఇసుక రీచ్ ల నుంచి కూడా రవాణాను ఆన్ లైన్ అనుమతులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా రీచ్ లకు కే ఏం ఎల్ మ్యాపింగ్ చేసి రెవెన్యూ, మైనింగ్,భూగర్భ జల వనరుల శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే అమ్మి కుంట, నేరేడు గాం, సంగం బండ, మిశ్రిఫా, రాకొండ( చెక్ డ్యాం) పరిధిలోనూ ఇసుక లభ్యత, రవాణా పై అధికారులు క్షేత్ర సాయి పరిశీలన చేయాలన్నారు. గతంలో 21 రీచ్ లు ఉండగా, ఇప్పుడు నాలుగైదు రీచ్ లనే గుర్తించడం ఏమిటని, కనీసం 18 రీచ్ ల నుంచి మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు గుర్తించిన పది రీచ్ లకు సంబంధించి ఆయా శాఖల అధికారుల నివేదికలు క్లియర్ గా ఉన్నాయా లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. మరోసారి ఆయా రీచ్ లను అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి పూర్తి స్థాయి నివేదికను పది రోజులలో ఇవ్వాలన్నారు. కాగా కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో మన రాష్ట్ర పరిధి ముగింపు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇదే నెలలో మరోసారి నిర్వహించే డీ ఎల్ ఎస్ సీ సమావేశంలో పది రీచ్ ల నుంచి ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, మైనింగ్ ఏ డీ గోవింద రాజు, భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి, నీటి పారుదల శాఖ ఈ.ఈ. బ్రహ్మానందరెడ్డి, ధన్వాడ, మరికల్, ఉట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి



**వడ్డేపల్లి ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**

వడ్డేపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజయ్య అధ్యక్షతన శనివారం ఉదయం 10:00 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మద్దతుతో నాలుగు కో-ఆప్షన్ స్థానాలను 5వ వార్డు కౌన్సిలర్ ఎన్. యుగంధర్ రెడ్డి వర్గం కైవసం చేసుకుంది.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన రెబల్ అభ్యర్థులు కూడా పోటీలో పాల్గొన్నారు.సమావేశంలో గౌరవ కౌన్సిల్ సభ్యులు జనరల్ కేటగిరీ నుండి ఒక మహిళా సభ్యురాలిని,అలాగే అల్పసంఖ్యాక వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులను కలుపుకొని మొత్తం నలుగురు (4) కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు.కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు:కె.సుబద్రమ్మ(భర్త:అడివప్ప)డోలు లక్ష్మీదేవి (భర్త:డోలు రాముడు)మాలిక్ (తండ్రి:అబ్దుల్ రహ్మాన్)ఖాజా బాను(భర్త:ఫాహిల్మాన్ శాలి బాషా)ఎన్నిక అనంతరం విజేతలైన కో-ఆప్షన్ సభ్యులకు ఎన్నిక పత్రాలు అందజేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజయ్య తెలిపారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

## బిర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య

**కొల్లాపూర్ ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి**

తెలంగాణ అతిరథ మహా భగీరథుడు తెలంగాణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజా ఆశీర్వాద సభ,

ఈనెల 20వ తేదీన జగిత్యాలలో జరుగు ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం రండి కదిలి రండి, భారత రాష్ట్ర సమితి కొల్లాపూర్ నియోజక వర్గ పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, పట్టణ నాయకులకు, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకుడు కారంగి బ్రహ్మయ్య ప్రకటనలో తెలిపారు. 20వ తేదీ నాడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా! జీవన్ రెడ్డి గారికి స్వాగతం పలుకుతూ, కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో! కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి, జగిత్యాల బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కారంగి బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నందుకు, రెండో విడత రైతుబంధు వేయకుండా ఢిల్లీకి మూటలు మోస్తున్న రేవంత్ రెడ్డి గారి నయవంచక ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి, సమయం ఆసన్నమైందని కాలనీ బ్రహ్మయ్య తెలిపారు. అదేవిధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆధ్వర్యంలో జరుగు జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభకు పెంట్లవెల్లి మండలం నుంచి భారీగా తరలి వెళ్లి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య ప్రకటనలో తెలియజేశారు.



# అంగన్వాడి కేంద్రాలలో ఉత్సాహంగా పోషణ పక్వాడ కార్యక్రమం.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్వాడ కార్యక్రమాలను ఉత్సాహభరిత వాతావరణంలో శనివారం రోజు నిర్వహించారు అంగన్వాడి టీచర్లు కమల మహేశ్వరి ఎల్లమ్మ ఆధ్వర్యంలో చిన్నారులు తల్లులతో కలిసి వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో ఆటల రూపంలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు రంగురంగుల బొమ్మలు విద్య సామాగ్రితో పిల్లలకు ఆకర్షణీయంగా బోధన చేపట్టి ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు తల్లులకు సమతుల్య ఆహారం గర్భిణీలు మరియు బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరంగా తెలియజేశారు. అదేవిధంగా పోషకాహార పదార్థాల ప్రదర్శనలు నిర్వహించి స్థానికంగా లభ్యమయ్యే ఆహారంతోనే పోషక విలువలు పొందవచ్చు అని తెలిపారు పిల్లల ఎదుగుదలలో సరైన ఆహారం పరిశుభ్రత వ్యాయామం ముఖ్యమని చెప్పారు పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పోషకాహారం పై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని ప్రతి తల్లి తన పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కమల మహేశ్వరి ఎల్లమ్మ ఆయాలు ఉడత రాధమ్మ నీరజ లక్ష్మమ్మ గర్భవతులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# మహిళా బిల్లును అడ్డుకోవడం ప్రతిపక్షాల దివాలాకోరుతనం

## -రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

లోక్సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ఇండియా కూటమి నాయకుల వ్యతిరేక వైఖరి వారి రాజకీయ దివాలాకోరుతనాన్ని సూచిస్తోందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన పార్టీలు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 2011 జనాభా గణన ఆధారంగా 2029 ఎన్నికల నాటికే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, అయితే కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి ఎంపీలు, తృణమూల్ కాంగ్రెస్ వంటి పార్టీలు దీనిని అడ్డుకోవడం ద్వారా మహిళా వ్యతిరేక ధోరణిని బయటపెట్టుకున్నాయని రఘువీర్ యాదవ్ పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్షాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసినప్పటికీ, రాజకీయ దురుద్దేశంతోనే వారు వ్యతిరేకత చూపారని ఆయన విమర్శించారు. భారత రాజకీయాల్లో మహిళల ప్రవేశాన్ని అడ్డుకుంటున్న వారిని మహిళా లోకం గుర్తించాలని, రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపడం ద్వారా దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 400 మంది ఎంపీల బలం ఉంటే ఈ బిల్లు సునాయాసంగా పాస్ అయ్యేదని, ఇప్పటికైనా మహిళలు ఆలోచించి బీజేపీకి అండగా నిలవాలని రఘువీర్ యాదవ్ కోరారు.



# నేడు 33/11 కే వి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

## -ఉద్యుత్ శాఖ ఏ.ఈ మాన్య నాయక్

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

నేడు (ఆదివారం) నాగర్ కర్నూల్ పట్టణంలోని 33/11 ఖిఎ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణగా ఉ : 8:00 గంటల నుండి మ : 02:00 గంటల వరకు 11ఖిఎ ఫీడర్లు ఆఫ్లో ఉంటాయని ఈ కారణంగా ఉయ్యాలవాడ మెడికల్ కళాశాల నుండి శ్రీపూర్ చౌరస్తా,నల్లవెల్లి రోడ్డు మరియు నల్లవెల్లి,చెర్ల ఇటిక్యాల,చెర్ల తిరుమలాపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ మరియు గ్రామాల ప్రజలుసహకరించాలని ఏ.ఈ మాన్య నాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.



# ఏప్రిల్ 17 భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు


**గండీడ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):**

భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఏప్రిల్ 17 ఒక చీకటి రోజుగా నిలిచిందని, ఇది దేశంలోని మహిళలందరికీ జరిగిన క్షమించరాని ద్రోహమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర నాయకుడు డా. వెన్న ఈశ్వరప్ప అన్నారు। మహిళల గౌరవం కోసం కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీనాయకత్వంలో తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం దుర్మార్గమని ఆయన విమర్శించారు। ఏ దేశంలో మహిళలు గౌరవించబడతారో ఆ దేశంలో దేవతలు కొలువై ఉంటారని, అటువంటి పుణ్యభూమి భారతదేశంలో మహిళలకు న్యాయం జరగకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు।
దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్‌కు మోక్షం లభించే సమయానికి, కేవలం రాజకీయ లాభాల కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డుపడటం దేశంలోని కోట్లాది మహిళల ఆశలను అవమానించడం అని పేర్కొన్నారు। నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసిందని ఆయన ఆరోపించారు।బయట మహిళా హక్కుల గురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ, అసెంబ్లీ మరియు పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని తెలిపారు। మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కకుండా చేయడం ద్వారా వారి రాజకీయ భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి మహిళలు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు। మహిళలు కేవలం ఓటు బ్యాంక్ కాదని, వారు దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించగల శక్తి అని ఆయన అన్నారు। మహిళలు అధికారంలోకి వస్తారనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించిందని, ఆయన మిత్రపక్షాలపై విమర్శలు గుప్పించారు।పార్లమెంట్‌లో ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా దేశంలోని ప్రతి తల్లి, అక్క, చెల్లికి అవమానం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు। భారత మహిళలు ఆదిపరాశక్తి స్వరూపాలని, రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కు ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన సమాధానం ఇస్తారని డా. ఈశ్వరప్ప పేర్కొన్నారు



# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి




**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు. ఆయా వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు అవసరం ఉంటే అలాంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వీసీ అనంతరము జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి, పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్, ఆఫ్టర్ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, డిఆర్డిఏ అధికారి మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులను అడ్డుకోవడం దుర్మార్గం

## – బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య

## –ప్రతి తల్లి, అక్క, చెల్లికి అవమానం జరిగింది”

**చిన్నంబావి, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి)**

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి నాయకులు తీసుకున్న వ్యతిరేక వైఖరి వారి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని రాష్ట్ర బీజేపీ నాయకుడు కురువ చిన్న మల్లయ్య విమర్శించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో విపక్షాల తీరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం దేశ మహిళలకు చేసిన అన్యాయమని పేర్కొన్నారు.దశాబ్దాలుగా మహిళలు ఎదురుచూస్తున్న ఈ బిల్లును నిలిపివేయడం మహిళల అభివృద్ధిని అడ్డుకోవడమేనని అన్నారు. “నిన్నటి రోజు దేశ మహిళా చరిత్రలో చీకటి రోజుగా నిలిచింది” అని ఆయన వ్యాఖ్యానించారు. విపక్షాలకు మహిళల అభ్యున్నతి పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని ఆరోపించిన ఆయన, నియోజకవర్గాల పునర్విభజనతో ప్రజాప్రతినిధులపై జవాబుదారీతనం పెరుగుతుందని చెప్పారు. అయితే తమ పార్టీ కార్యకర్తలు ఎదగకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ఇండియా కూటమి ఈ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.తెలంగాణ మహిళలు ఈ విషయాన్ని గుర్తుంచుకుని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు తమ హక్కుల కోసం చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన పార్టీలు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. 2011 జనాభా గణన ఆధారంగా 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్షాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పినప్పటికీ, రాజకీయ దురుద్దేశంతోనే విపక్షాలు ఈ బిల్లును అడ్డుకున్నాయని విమర్శించారు.భారత రాజకీయాల్లో మహిళల ప్రవేశాన్ని అడ్డుకుంటున్న పార్టీలను మహిళలు గుర్తించాలని, రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాలని ఆయన కోరారు.మహిళలు కేవలం ఓటు బ్యాంక్ కాదని, వారు దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించగల శక్తి అని ఆయన అన్నారు। మహిళలు అధికారంలోకి వస్తారనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించిందని, ఆయన మిత్రపక్షాలపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా దేశంలోని ప్రతి తల్లి, అక్క, చెల్లికి అవమానం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు। భారత మహిళలు ఆదిపరాశక్తి స్వరూపాలని, రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కు ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన సమాధానం ఇస్తారని డా. ఈశ్వరప్ప పేర్కొన్నారు.




# ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత అంబలి కేంద్రం



**కొల్లాపూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి**

ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ ఆపోజిట్ లో అంబలి కేంద్రం ఉన్నది. ఈ అంబలి కేంద్రం విజయవంతంగా 5వ రోజు చేరుకున్నది, చుట్టుముట్టు గ్రామాల నుండి ప్రజలు కొల్లాపూర్ పట్టణానికి వివిధ రకాల పనుల వ్యవహారంతో వస్తున్న జనాలకు ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అంబలి కేంద్రం ఆకలి తీరుస్తున్న దృశ్యం. ఉదయం 8 గంటలకు భగభగ మండుతున్న ఎర్రటి ఎండలో వస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు అంబలి కేంద్రం ఆకలి తీరుస్తున్న దృశ్యం. మానవసేవే మాధవసేవ అన్న సూత్రాన్ని ఆదర్శంగా తీసుకున్న ప్రజా వికాస్ సంస్థ అధ్యక్షులు కలమంద శేఖర్. ఆకలి తీరుస్తున్న అన్నదాత, ఈ రోజుల్లో సొసైటీలో తల్లిదండ్రులకు గుక్కెడు నీళ్లు భోజనాలు పెట్టలేని కోడలు కొడుకులు ఎందరినో చూస్తున్నాము. తల్లిదండ్రులను పోషించలేక అనాథ ఆశ్రమాల్లో వదిలి చేతులు దులుపుకుంటున్న సుపుత్రులను చూస్తున్నాం వాళ్లని గమనిస్తున్నాం. దిన దినమున భగ్గుమంటున్న సూర్యుడు, ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ తైద సంకటి పోసి ఆకలి తీరుస్తున్న ఉచిత అంబలి కేంద్రం.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం లో ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు 8వార్డు కౌన్సిలర్ కందెనపల్లి సత్యమ్మ , ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఉట్కూరు సునీత ఇల్లు వర్క్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు, మహాలక్ష్మి , 200 ఉచిత యూనిట్ కరెంట్ , నూతన,రేషన్ కార్డులు, ఉచిత బస్సు, చెప్పుకుంటూ పోతే సంక్షేమ పథకాలు ఎన్నో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు,కార్యక్రమంలో మనోజ్ సిద్ధం లక్ష్మణ్ బోయ వెంకటయ్య పాల్గొనడం జరిగింది

# శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖమాసం శుక్ల పక్షం పాడ్యమి శనివారం బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు.అనంతరం ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,అర్చకులు శాంతి కుమార్,ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.



# కల్వర్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఎక్కడ...!?

-- నాణ్యత మైన ఇసుక బదులు డస్ట్ వినియోగం

--- నక్కలమర్రి వాగు వద్ద... నాణ్యత లేని కల్వర్టు నిర్మాణం

-- చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ ... ఏఈ సోహెల్

-- చేదుర్ బాయ్ తాండవాసుల నుంచి విమర్శలు







నాగర్ కర్నూల్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని, చేదుర్బాయ్ తండా సమీపంలో నక్కలమర్రి వాగు వద్ద ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన... కల్వర్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా విస్మరించినట్టు అక్కడ ఉన్న మెటీరియల్ ఆధారంగా స్పష్టం అవుతుంది. ఇదిలా ఉండగా ఎస్టిమేషన్ వివరాలు ఇలా ఉన్నాయి, కల్వర్టు వర్క్ జీఎస్టీ తో కలుపుకొని 60 లక్షలు వర్క్ లో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు గుత్తేదారు పాటించకపోవడం విస్మయాన్ని గురిచేస్తుంది. కల్వర్ పనుల్లో నాణ్యత మైన స్టీల్ తో పాటు నాణ్యతమైన సిమెంట్ నాణ్యతమైన ఇసుక వాడాల్సి ఉండగా..! దానికి విరుద్ధంగా ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ కాంక్రీట్ వర్క్ లో డస్ట్ వాడుతూ 10 శాతం ఇసుక వాడిన దాంట్లో ఫిల్టర్ ఇసుక వాడటం ఏమిటని సమీప గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా తతంగం జరుగుతున్న సంబంధిత వర్క్ ఇన్స్పెక్టర్ దస్తగిరి గాని ఏ ఈ సోహెల్ పట్టించుకున్న పాపాన పోలేదని సద్విమర్శలు అధికంగానే ఉన్నాయి. కాగా నక్కలమర్రి నిర్మాణం చేపడుతున్న కల్వర్టు నుంచి నిత్యం వందలాది ద్విచక్ర వాహనాలతో పాటు... బక్క లింగాయపల్లి బస్సు రూటు కావడం విశేషం..? అదే రోడ్డు నుంచి మన్నె వారి పల్లి సమీపంలో దేవరకొండ కు వెళ్లే దారి లింక్ అయి ఉన్నది తద్వారా వందలాది ప్రైవేట్ కార్లతో పాటు డీసీఎంలు రాకపోగాలు కొనసాగిస్తాయి..? అలాంటి రాకపోకలు జరిగే ప్రాంతంలో ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ పద్మయ వర్క్ చేయడం..! ఆర్ అండ్ బి శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంలో కాసులకు కక్కుర్తి పడి? వ్యవహరిస్తున్నారు ఆరోపణలు ప్రజల నుంచి అనేకంగా ఉన్నాయి. అదేవిధంగా ఈ కల్వర్టు పని కాల పరిమితి అయినా కూడా పూర్తికాకపోవడం విశేషంగా భావించవచ్చు. ఏది ఏమైనాప్పటికీ ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ వర్కులు చేపట్టుతుండగా, ఇలాంటి నాసిరకం పనులతో ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది.

**ఆర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే నాసిరకం పనులు..?**

60 లక్షలతో చేపట్టిన నక్కల మర్రి వాగు వద్ద చేపట్టుతున్న కల్వర్టు పనుల్లో అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే, కాంట్రాక్టర్ ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుందని ప్రజల నుంచి విమర్శలు అధికంగానే ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు డి ఈ జలంధర్ డి ఈరెడ్డి ఏఈ సోహెల్ కల్వర్టు పనుల వద్ద సందర్శించి, నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు వాహనదారులుకోరుతున్నారు

**నాసరిక పనుల్లో ఎవరికి ఎంత వాటా..?**

జరుగుతున్న కల్వర్టు పనుల్లో ఎవరికి ఎంత వాటా గుత్తేదారు ఇస్తున్నారు .. కల్వర్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించిన.? సంబంధిత శాఖ అధికారులుప్రమాణాలు లోపించిన ఎందుకు స్పందించడం లేదు అని సమీప గ్రామ ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి.

**నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టుతాం:**

నక్కల మర్రి వాగు వద్ద చేపట్టుతున్న కల్వర్టు పనుల్లో.. నాసిరకం ఇసుక వాడుతున్నారని ఏ ఈ సోహెల్ కు వివరణ కోరగా... అది వాస్తవమే అని ఆన్లైన్లో బుక్ చేసినప్పుడు నాసిరకం ఇసుక వచ్చిందని... దాటి వేత ధోరణి అవలంబించడం స్పష్టంగా కనిపించింది. ఈ వర్క్ వచ్చేసి విత్ జీఎస్టీ తో నా కలుపుకొని 60 లక్షల వర్క్ అని తెలియజేశారు. ఈ వర్క్ కాలపరిమితి కూడా అయిపోయిందని... మళ్లీ ఎక్స్టెన్షన్ చేసి పనులు త్వర తగతిన పనులను పూర్తి చేస్తామన్నారు

# మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## - ఎమ్మెల్యే వంశీకృష్ణ
## - ఘనంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**అచ్చంపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి )**

అచ్చంపేట పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ సమావేశానికి అధ్యక్షత చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా.. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా అచ్చంపేట పట్టణానికి ప్రత్యేక నిధులు కేటాయించి, అచ్చంపేట పట్టణాన్ని ఆదర్శవంత పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు. అదేవిధంగా పట్టణంలో తాగునీరు వీధి దీపాల నిర్వహణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి పాలనను సంబంధిత అధికారులు ఒకరిపై మరొకరు నెపం వేసుకోకుండా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి మురళితో పాటు చైర్మన్



గార్లపాటి శ్రీనివాస్, కౌన్సిలర్ గౌరీ శంకర్, అంతటి శివ, అప్ప శివ, తగరం శీను, సుంకరి నిర్మల బాలరాజ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో వడ దెబ్బ రోగులకు ప్రత్యేక బెడ్లు ఏర్పాటు

### -మెడికల్ సూపరింటెండెంట్ ఉషారాణి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

జిల్లా ప్రజలు ఎండ తీవ్రతలకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా ప్రాంత ప్రజలకు తీవ్రమైన ఎండలు ఉన్న కారణంగా నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వడదెబ్బ రోగులకు ప్రత్యేక బెడ్లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఆసుపత్రిలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రోగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నామని నీటి వసతి,ఆక్సిజన్,మందులు, ఐవీ ఫ్లూయిడ్స్ ఏర్పాటు చేసామని వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తారని ఆస్పత్రి జర్నల్ ఫిజీషియన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ బి.సూర్యనారాయణ మరియు వారి వైద్య బృందం వడదెబ్బ రోగులకు ప్రత్యేక ఆరోగ్య సేవలు అందిస్తారని వడదెబ్బ రోగ లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆరోగ్య సూచనలు ప్రొఫెసర్ డాక్టర్ సూర్యనారాయణ వివరించారు.

# జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా సి. రమణి బాధ్యతల స్వీకరణ.



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా సి. రమణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇదే హోదాలో పనిచేస్తున్న రమణిని రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య శాఖ డైరెక్టర్ మహబూబ్‌నగర్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే.

బాధ్యతల స్వీకరణ అనంతరం రమణి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు ముందు ఇంటర్మీడియట్ విద్య ఇన్‌చార్జ్ అధికారిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్ నుంచి అధికారిక బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, విద్యాశాఖ సిబ్బంది రమణిని అభినందించారు.

ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తన ప్రధాన లక్ష్యమని, అందుకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలి

### -అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్





**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.శనివారం తాడూరు మండల కేంద్రంలో పర్యటించిన అదనపు కలెక్టర్ నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలోఉన్న మరియు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి ఇంటిని తక్కువ ఖర్చుతో నాణ్యతతో నిర్మించుకోవాలన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న జనగణన శిక్షణ తరగతులను పరిశీలించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాల రికార్డులను పరిశీలించారు.

